

# సహకార విధానము అంటే....

- సహకార సూత్రములు
- ప్రముఖుల ప్రవచనాలు
- ప్రైవేట్ సెక్టార్, కో-ఆపరేటివ్ సెక్టార్ భేదము
- సహకార గుర్తింపు

Scanned by CamScanner

**Sahakara Vidhanamu Ante..**

First Edition : 2003

Publisher :
**Sahakara Samkshema Samithi**
**(Sahakara Dharma Prachara, Seva Samstha)**
H.No. 1-10-134/11(3) Mayurmarg,
Begumpet, Hyderabad - 500 016. A.P.
Phone : 040-27768911

Price : **Rs. 3/-**

Lasertypesetting by :
**Soft Systems**
Ph. 27600272

Printed at :
**Sushma Graphics**
No.3-5-1113/32, Kachiguda X Road,
Hyderabad - 27.

Scanned by CamScanner

# ముందుమాట

భారతగ్రామీణ కుటుంబాలలో 67 శాతము సహకార ఆర్థిక సేవలు పొందుతున్నా, ఆ సహకార సంస్థల పట్ల ప్రజలకు సరైన అవగాహన లేకుండటము చూస్తున్నాము. ఈ బలహీనత ఆధారంగా సహకార వ్యవస్థ ప్రభుత్వ సంస్థలుగా వ్యవహరించ బడుతూ, సహకార భావనకు భిన్నంగా వస్తున్న మార్పులపై కూడా ప్రజలు స్పందించలేక పోతున్నారు. నేటి మార్కెట్ ఎకానమీలో "మార్కెట్ ఎకానమి" ఉప్పెన నుండి చిన్న, సన్నకారు రైతులకు, చేతివృత్తిదారులను, బలహీనవర్గాలను రక్షించేది సహకార విధానం అనేది సుస్పష్టం.

మా సామాజిక బాధ్యతగా, ప్రజలలో సహకార భావన, విధానాల పట్ల అవగాహన కల్గించడానికి 'సహకార సాహిత్యాలు' అనే చిన్న బుక్‌లెట్స్‌ను వెలువరిస్తున్నాము. ఆ పరంపరలో ఇది తొమ్మిదవది.

అంతర్జాతీయ సహకార సమితి (International Co-operative Alliance) వివిధ సందర్భాలలో ప్రచురించిన ప్రచురణల ఆధారంగా, సహకార విధానముపై ప్రకటించిన ప్రముఖుల అభిప్రాయాలను "సంకలనం" చేసి ఈ చిన్న పుస్తకముగా వెలువరిస్తున్నాము. మా ప్రయత్నాలలో లోపాలపైన మరియు సూచనలను ఆహ్వానిస్తున్నాము.

**సంభారపు భూమయ్య**
డైరెక్టర్
సహకార సంక్షేమ సమితి

తేది : 23.7.2003



Scanned by CamScanner



# సహకార విధానము అంటే...

"సహకారమనగా కొందరు కోరి ఒక సంఘముగా యేర్పడి సమాన ప్రతిపత్తితో కలసి పనిచేసికొనుచు, అందరికీ సమానమైన యే ఆర్థికావసరములనైన, మధ్య దళారుల అనుచిత స్వప్రయోజనములకు లోనుగాక, యితరుల ఆర్థికతను తాము తమ ప్రయోజనమునకు అనుచితముగా ఉపయోగించుకొనక, ఆర్థికముగ అభివృద్ధి చెందుటకు అవలంబించు పద్ధతి."

"ఎవరినీ దోచుకొనుటకు నేను ప్రయత్నించను. ఎవరి దోపిడీకి నేను లొంగను".

ప్రపంచ వ్యాపితంగా నున్న సహకార సంస్థల అసోసియేషన్ అయిన "అంతర్జాతీయ సహకార సమితి"(International Co-operative Allicnce) సహకార సంస్థలను ఈ విధముగా పేర్కొన్నది.

- 'యావత్తు సమాజమునకు, సమాజ శ్రేయస్సుకు యేర్పడి నట్టిది. పరస్పర సహాయముపై ఆధారపడినట్టిది".



Scanned by CamScanner

- "ఇదొక ప్రత్యేక తరహా వ్యాపార సంస్థ. అనేక విషయాలలో మరే యితర వ్యాపార సంస్థను పోలని వ్యవస్థ. ఇది ప్రభుత్వ సంస్థ కాదు. లాభార్జన స్వభావముగల వ్యవస్థా కాదు. దీని ప్రధాన లక్ష్యము స్వార్థ పరతను తొలగించుట; సభ్యులే దానిని ప్రజాస్వామ్య పద్ధతులలో నిర్వహించు చుందురు.
- "భిన్న భావము, విభిన్న తత్వము కలవారు ఉమ్మడిగా చేరి వ్యవహరించగల తటస్థ ప్రదేశము".
- "మొత్తము మానవజాతి ధనిక తత్వము నుండి మానవతా గౌరవము, సమత ప్రధానముగా గల తత్వమునకు మార్పును కాంక్షించుచున్నది".
- సహకార ఉద్యమము ప్రధాన లక్ష్యము ప్రజల సాంఘిక, ఆర్థిక హక్కులను పెంపొందించుట, దీని ఆర్థిక ప్రయోజనము దోపిడీ విధానమును తొలగించడము, సాంఘిక ప్రయోజనము ప్రజలను స్వయం సంవృద్ధి చేయడము మరియు వారిని విధాన కర్తలుగా రూపొందించడము. దీని రాజకీయ ప్రయోజనము స్త్రీలను, పురుషులను ప్రజాస్వామ్య



Scanned by CamScanner

ప్రక్రియపై శిక్షణ కల్గించడం. "ఒకరు అందరికొరకు - అందరూ ఒకరి కొరకు" అనేది సహకార ఉద్యమ భావన.

- "ఏది లేక రాజకీయ ప్రజాస్వామ్యము అర్థ రహితమో, ఆ ఆర్థిక ప్రజాస్వామ్యమును సహకార ఉద్యమము స్థాపింప జూచును".
- "సహకార ఉద్యమముతో సంబంధము ఉన్న వారందరూ సహకార విద్యా విధానములో పాల్గొన వలసి యుండును". వీరిని మూడు భాగములుగా విభజించ వచ్చును - సభ్యులు, పదవినిర్వాహకులు, ప్రజలు.

## సహకార ఉద్యమము యొక్క విశేషాలు

- సామాన్య ప్రజానీకముతో సంబంధము పెట్టు కొనుటకు సహకార ఉద్యమము అత్యుత్తమ సాధనము.
- ప్రజల మధ్యకు పోయి, నాయకత్వమును సృష్టించుకో గల శక్తి సహకార ఉద్యమమునకు ఉంది.
- ఎచట ప్రభుత్వము బలహీనముగా నుండునో అచటనే స్వతంత్ర సహకార ఉద్యమము బలసంపన్నమై నప్పుడు ప్రభుత్వమునకెంతగానో ఉపకరించును.



Scanned by CamScanner

# సహకార ఉద్యమం పై ప్రముఖుల ప్రవచనాలు

"సహకారము బలహీనుని రక్షణే కాని బలవంతుని ఆయుధం కాదు" - మహాత్మాగాంధి

"సహకారము భారతదేశమునకు ఒక వరం"

- మహాత్మాగాంధి

"నా దృక్పథం భారతదేశంలో సహకారోద్యమ సంచలనమును తెచ్చుట, లేదా, సహకారమును పుంజీవింప జేయుట, స్థూలముగా చెప్పినప్పుడు, భారతీయ ప్రాథమిక చైతన్యము ప్రతి గ్రామములోను తెచ్చి, చివరకు భారతీయ దృక్పథములో సహకార విధానమునే ప్రస్ఫుటింప జేయుట"

- పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ

"సహకారోద్యమము వంటి శక్తివంతము, అప్రతిహతము, సంఘశక్తి ప్రపూరితము అయిన సాధనము వేరొకటి లేదు. ప్రజలు స్వయం సహాయము చేసుకొనుట కిది తోడ్పడును. వారి వ్యక్తిత్వమునకు కాని, కార్యశీలతకు కాని భంగము వాటిల్లకుండ కావలసిన ప్రోత్సాహమును, ఉపాధులను కల్పించును. ఆర్థిక కేంద్రీకరణ దుష్ఫలితములను తల ఎత్తనీయక హెచ్చుస్థాయిలో ఫలితములను సాధించగల సాధనము యిది ఒక్కటే".

- శ్రీమతి ఇందిరాగాంధి



Scanned by CamScanner

"మనకు అనువైన విధముగా అమర్చుకొనుటకు అవకాశమిచ్చు ఉపకరణము, సహకారము-సర్వకాల సర్వావస్థల యందు అన్వయింపదగిన యేకైక ఆర్థిక విధానము"

– గుణసేన డిసౌజ

"ప్రజలను నమ్మకపోతే నమ్మతగిన ప్రజలు పైకి రారు"

– డి. ఆర్. గాడ్గిల్

"సహకార విధానంలో మాధుర్యం ఉంది. ఇందులో ఏ ఒక్కరు బలహీనులు, బలవంతులు కాదు. ఒకరికి ఒకరు సమానం.

– మహాత్మాగాంధి

అందరం కలిసి నడుచుకుందాం. అందరం కలిసి మాట్లాడుకుందాం. అందరం ఒకే మనస్సుతో బ్రతుకుదాం.

– ఋగ్వేదము.

"ప్రజాస్వామిక సిద్ధాంతాలతో తృప్తిపడితే సరిపోదు. వ్యవసాయం, పరిశ్రమ రంగంలో ప్రజాస్వామిక విధానాలను అమలు పర్చడం అవసరం. సహకార వ్యవస్థ ఇటువంటి ప్రజాస్వామిక విధానాలకు అవకాశము కల్పిస్తుంది. స్థానిక సమాజంలో సామూహిక ప్రయోజనాల కొరకు వ్యక్తిగత ప్రయోజనాలను వెనక్కు నెట్టడమే జాతి నిర్మాణ కార్యక్రమాలు, పథకాల మూల సిద్ధాంతము".

– వైకుంఠభాయి మెహతా *(1958)*



Scanned by CamScanner

# సహకార సూత్రములు

అంతర్జాతీయ సహకార సమితి (ఐ.సి.ఇ.) 1995 సంవత్సరంలో సహకార సూత్రములను పునర్ నిర్వచించింది.

**నిర్వచనము :** ఉమ్మడి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అవసరాలను ఆశయాలను, సమిష్టి యాజమాన్యము మరియు ప్రజాస్వామిక నియంత్రణ ద్వారా, తీర్చుకొనేందుకు స్వచ్ఛందంగా కలిసిన వ్యక్తులతో ఏర్పడిన స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థనే సహకార సంఘము అందురు.

**విలువలు:** సహకార సంస్థలు స్వీయ సహాయం, ప్రజాస్వామ్యము, సమానత్వము, సమదృష్టి, ఐకమత్యము వంటి విలువలపై ఆధారపడిన సంస్థలు. సహకార సంఘ సభ్యులు నిజాయితీ, కపటము లేక పోవటము, సాంఘిక బాధ్యత, పరోపకారము వంటి నైతిక విలువలను విశ్వసిస్తారు.

**సూత్రములు :**

సహకార సూత్రములనగా సహకార సంస్థలు తమ విలువలను ఆచరణలో పెట్టుటకు అవసరముగ మార్గదర్శక సూత్రములు:

1) **స్వచ్ఛంద మరియు సార్వజనిక సభ్యత్వము :**

సహకార సంస్థలు స్వచ్ఛంద సంస్థలు. ఆ సంఘము యొక్క సేవలను వినియోగించే సమర్థత కలిగి, సంఘ బాధ్యతలను



Scanned by CamScanner

చేపట్టాలని కోరుకొనే వ్యక్తులందరికీ, లింగ, వర్ణ, సాంఘిక, రాజకీయ, మత విచక్షణ లేకుండా సంఘ సభ్యత్వము లభ్యమగును.

**2) ప్రజాస్వామ్య సభ్యత్వ నియంత్రణ :**

సహకార సంస్థలు ప్రజాస్వామ్య సంస్థలు, సంఘ విధి విధానాలను రూపొందించడములో నిర్ణయాలను చేయడములో, ఉత్సాహముతో పాల్గొనే సభ్యులచే సంఘము నియంత్రించబడుతుంది. ప్రతినిధులుగా ఎన్నికైన స్త్రీ, పురుషులు, సభ్యులకు బాధ్యులవుతారు. ప్రాథమిక సహకార సంఘములందు సభ్యులకు సమాన ఓటు హక్కు (అనగా ఒక సభ్యునికి ఒక ఓటు ప్రాతిపదికపైన) కలిగి వుందురు. ఇతర అంచెల యందలి సహకార సంస్థలు కూడా ప్రజాస్వామ్య ప్రాతిపదికపైనే నిర్మింపబడినవై ఉండాలి.

**3) సభ్యుని ఆర్థిక భాగస్వామ్యం :**

సహకార సంస్థ పెట్టుబడిని సభ్యులు సమముగా చెల్లించి ప్రజాస్వామ్య విధానములో నియంత్రణ చేయుదురు. మూలధనములో కనీస భాగము సాధారణముగ సంఘము యొక్క ఉమ్మడి ఆస్తి. సభ్యత్వ నిబంధనగా తమ పెట్టుబడి పై ఏదైన పొందాలనుకుంటే సాధారణముగా వారు పరిమిత పారితోషికము మాత్రమే పొందగలుగుతారు.



Scanned by CamScanner

సభ్యులు సంఘము ఆర్జించిన మిగులును సహకార సంస్థ అభివృద్ధికి సురక్షిత నిధులకి, దీనిలో కొంత అవిభాజ్య నిధికి, సభ్యులు వారు సంఘముతో చేసిన లావాదేవీల నిష్పత్తిలో లాభము పంచడము కొరకై గాని, సభ్యుల ఆమోదము పొందిన ఏ ఇతర కార్యక్రమముపై గానీ లేదా పైన చెప్పిన అన్ని ఉద్దేశ్యములకు కాని వెచ్చించుదురు.

4) **స్వయం పాలన మరియు స్వతంత్రత :**

సహకార సంస్థలు స్వయం ప్రతిపత్తి కలిగి స్వయం సహాయక సంస్థలై సభ్యులచే నియంత్రించబడు సంస్థలు. సహకార సంస్థలు ఇతర సంస్థలతో గాని, ప్రభుత్వముతో గాని ఏదైనా ఒడంబడిక ఏర్పరచుకొని నప్పుడు లేదా ఇతర మార్గాల ద్వారా ధనమును సేకరించినప్పుడు కాని, వారి సభ్యుల ప్రజాస్వామ్య నియంత్రణకు, సంఘ స్వయం ప్రతిపత్తికి భంగము వాటిల్లని విధముగా ఒప్పందములను కుదుర్చు కొనవలెను.

5) **సహకార విద్య, శిక్షణ మరియు సమాచారము**

సహకార సంస్థలు, సంఘ సభ్యులు, ఎన్నికయిన ప్రతినిధులు అధికారులు మరియు ఉద్యోగులు సంఘం అభివృద్ధికి సమర్థవంతముగా తోడ్పడుటకు గాను వారికి విద్యా శిక్షణను



Scanned by CamScanner

అందజేస్తాయి. వారు సహకార సంఘాల స్వభావములను, లాభములను సామాన్య ప్రజానీకానికి ప్రత్యేకించి యువతకు మరియు ప్రభావితము చేయు నాయకులకు తెలియ జేయవలెను.

## 6) సహకార సంస్థల మధ్య సహకారము :

సహకార సంఘాలు స్థానిక, జాతీయ, ప్రాంత, అంతర్జాతీయ సంస్థలతో కలిసికట్టుగ పనిచేయుట వలన సభ్యులకు సమర్థవంతమైన సేవలను అందచేయ గలుగుతాయి. మరియు సహకార ఉద్యమాన్ని పటిష్ఠ పరుస్తాయి.

## 7) సామాజిక బాధ్యత :

సహకార సంస్థలు సభ్యుల ఆమోదముతో, వారి సమాజము నిలకడమైన అభివృద్ధి చెందుటకు విధానాలు రూపొందించాలి.

• • •



Scanned by CamScanner

# అదనపు విలువ

సహకార సూత్రాలను రూపొందించిన రాక్‌డెల్ పాయనీర్స్, వ్యాపారమునకు పెట్టుబడి అనివార్యమని గుర్తించుట యే కాక, శ్రామికతకు అదనపు ఉత్పాదకము నిచ్చి యున్నారు. పెట్టుబడితో కార్మిక శక్తి కలిసి పని చయుట కాని, పెట్టుబడి కొరకు, లేదా, పెట్టుబడిదారు కొరకు కార్మిక శక్తి వినియోగించుట కాదని పేర్కొన్నారు. అందుకే వాటాధనమునకు (పెట్టుబడికి) పరిమిత ఫలితము చెల్లించా లన్నారు. వాట ధనముకు మిగులు లాభాలలో పంపిణి ఉండదు.

సహకార ఆర్థిక విదానము 'అదనపు విలువ'ను గుర్తించి, 'శ్రామికతకు" ఆ విలువను ఆపాదించింది. ఇక్కడ శ్రామికత అనగా; కాంట్రాక్ట్ లేబర్ సంఘాలలో లేబర్, వ్యవసాయ పరపతి సంఘంలో - వినియోగదారుడైన రైతు, వ్యవసాయ ఉత్పత్తి సంఘంలో - ఉత్పత్తి చేసిన రైతు, మార్కెటింగ్ సంఘంలో ఉత్పత్తి సరఫరా చేసిన సభ్యుడు, చేనేత సంఘంలో -చేనేత కార్మికుడు.

ఈ అదనపు విలువను న్యాయబద్దంగా పంపిణి చేయుటకు "ప్యాట్రనేజ్ డివిడెండ్" సూత్రాన్ని అమలు చేస్తున్నారు. ఈ మూలసూత్రము ద్వారానే ఉత్పత్తి, పంపిణి, మరియు సంపద వికేంద్రీకరించబడి, ప్రతి సభ్యుడు ఆర్థికంగా స్వయం సమృద్ధి చెందింప బడతాడు.



Scanned by CamScanner

## ప్రైవేటు సెక్టార్

1. పెట్టుబడిదారి ఆర్థిక విధానము. దీని అత్యున్నత దశ "మార్కెట్ ఎకానమీ", "జాయింట్ స్టాక్ కంపెనీ" వ్యాపార విధానము దాని అంగము.

2. పెట్టుబడి దారుల ఆర్థిక రంగం.

3. పెట్టుబడుల కలయిక.

4. వాటా పెట్టుబడి, వ్యక్తి ఆదాయము నుండి మదింపు చేయబడింది.

5. కంపెనీల చట్టం, పార్టనర్‌షిప్ చట్టాల ఆధారంగా ప్రైవేటు వ్యాపార సంస్థలు నిర్వహింప బడుతాయి.



Scanned by CamScanner

# సెక్టార్‌ల భేదాలు గమనించండి

## కో-ఆపరేటివ్ సెక్టార్

1. సహకార సంస్థలు ప్రజల ఆర్థిక కేంద్రాలు. ప్రాథమిక సహకార సంఘాలు; జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయిలో సమాఖ్యలుగా మారుతాయి. ఈ సమాఖ్యాలు జాయింట్ స్టాక్ కంపెనీలకు సమాధానంగా వ్యవహరిస్తాయి. సహకార ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా పిలుస్తారు.

2. వినియోగదారుల ఆర్థిక రంగం.

3. వినియోగదారుల కలయిక

4. సభ్యుని అవసరాల్లో కొంత భాగం తగ్గించుకొనగా, ఆ మొత్తము మదింపు చేసినదే వాటాధనము.

5. సహకార చట్టాల ఆధారంగా సహకార సంఘాలు నిర్వహింపబడుతాయి.



Scanned by CamScanner

6. వాటాధనము నిష్పత్తిలో లాభాల పంపిణీ జరుగుతుంది.

7. వాటాధనము పరిమాణం స్థాయి ఆధారంగా, సంస్థపై నియంత్రణ, ఆజమాయిషి ఉంటుంది.

8. ఉత్పత్తిని మార్కెటింగ్‌ను మరియు సంపదను కేంద్రీ కరిస్తుంది.

9. దోపిడి చేయడము దీని సహజమైన కార్యము.

10. ప్రజల ఆర్థిక హక్కులు అణచబడుతాయి.

11. ప్రజల ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని తగ్గిస్తుంది.

12. సమర్థుడే బతక గలుగుతాడు.

---



Scanned by CamScanner

6. సంఘముతో చేసిన లావాదేవీల నిష్పత్తిలో లాభంలో కొంత భాగం పంపిణి జరుగుతుంది. వాటాధనం ఆధారంగా కాదు.

7. సభ్యులకు సమానంగా మరియు ప్రజాతంత్రంగా నియంత్రణ కలిగి ఉంటారు.

8. ఉత్పత్తిని, మార్కెటింగ్‌ను మరియు సంపదను వికేంద్రీకరిస్తుంది.

9. దోపిడిని తొలగించడము దాని నుండి రక్షించడము దీని ముఖ్యమైన కార్యము.

10. ప్రజల ఆర్థిక హక్కులను పెంపొందించ బడుతాయి.

11. ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని స్థీరీకరించటానికి ప్రయత్నిస్తుంది.

12. సభ్యులందరు ఆర్థికంగా స్వయం సమృద్ధి చెందింప చేస్తుంది.

---



Scanned by CamScanner

# సహకార సంస్థకు గుర్తింపు

1. సభ్యులే వినియోగదారులై నడుపబడునదే సహకార సంస్థ. అంతేకాని పెట్టుబడి దారులు నడుపునది కాదు. (కంపెనీ).
2. వినియోగదారు (సభ్యులు)ల కలయిక ద్వారా ఏర్పడినదే సహకార సంస్థ, కాగా పెట్టుబడి కలయిక ద్వారా ఏర్పడినదే కంపెనీ.
3. సహకార సంస్థలో వాటాధనము; సభ్యులు సేవలు పొందడానికి తమ అవసరాలు తగ్గించుకొని మదింపు చేసినది, కాగా కంపెనీలోని వాటాధనము సభ్యులు లాభాలు పొందడానికి తమ మిగులును మదింపు చేసినది.
4. సహకార సంస్థలో సభ్యుని వాటాధనము ఆధారంగా కాకుండా, అందరికీ సమాన ఆధిపత్య హక్కులు ఉంటాయి. కాగా కంపెనీలో సభ్యుని వాటాదనము ఆధారంగా ఆధిపత్య హక్కులు ఉంటాయి.
5. సహకార సంస్థలో సభ్యుని వాటాధనమునకు పరిమిత వడ్డీ / డివిడెండ్ చెల్లింపబడి, మిగులు మొత్తములో నిర్దేశిత భాగమును సభ్యులు సంఘముచే చేసిన లావాదేవీల నిష్పత్తిలో పంపిణీ చేయబడుతాయి. కాగా కంపనీలో లాభాలను సభ్యుల వాటాధనము నిష్పత్తిలో పంపిణీ చేస్తారు.



Scanned by CamScanner

**సహకార సాహిత్యాలు : బుక్ నెం. 9**

# సహకార విధానము అంటే...



**ప్రచురణ :**

**సహకార సంక్షేమ సమితి**

**సహకార ధర్మప్రచార, సేవా సంస్థ**

నెం. 1-10-134/11(3), మయూర్‌మార్గ్,
బేగంపేట, హైద్రాబాద్ - 500 016.
ఫోన్ : 040-27768911

Scanned by CamScanner